తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
ఆదివారం 19 జనవరి 2025
పేజీలు : 8




## గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలి

- ◆శకటాలు.. స్టాల్స్ ఏర్పాటు
- ◆ఉత్తమ ఉద్యోగులకు అవార్డుల ప్రధానం
- ◆జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.శనివారం కలెక్టరేట్ లో జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 76వ గణతంత్ర వేడుకలను జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించుటకు అధికారులు ముందుస్తు ప్రణాళికలు రూపొందించుకొని సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి పథకాలపై స్టాల్స్, శకటాలు ఏర్పాటు చేయాలని అన్నారు. విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.అధికారులకు, సిబ్బందికి ఉత్తమ ప్రశంస పత్రాలు ఇచ్చుటకు గాను సంబంధిత శాఖాధిపతులు తమ సిబ్బంది పేర్లను ఈ నెల 21 లోగా పంపించాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయుచున్న ఆరు గ్యారంటీ పథకాల ప్రచారంపై శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.మున్సిపల్ శాఖ త్రాగునీరు, శానిటేషన్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ జనార్దన్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.




# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

**చర్ల జనంసాక్షి :**
ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్ లో తెలంగాణ మావోయిస్టు పార్టీ కీలక నేతబడే చొక్కారావు అలియాస్ దామోదర్ మృతిచెందారు. ఆయనతో పాటు మరో 18 మంది మావోయిస్టులు కూడా మృతిచెందారు. ఈ విషయాన్ని స్వయంగా మావోయిస్టు పార్టీనే నిర్ధారించింది. ఎన్నో ఏళ్లుగా దామోదర్ మోస్ట్ వాంటెడ్‌గా ఉన్నారు. దాదాపు 30 ఏళ్ల పాటు ఆ పార్టీలో పనిచేశారు. దామోదర్‌తో పాటు ఏకంగా ఒకేసారి 17 మంది మృతిచెందడం మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బే అని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఆరు నెలల క్రితమే రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన చొక్కారావుపై రూ.50 లక్షల రివార్డు ఉంది. ఆయనది ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామం. చొక్కారావుతో పాటు మరో తెలుగు నేత నర్సింహారావు రావు కూడా ఉన్నట్లు దక్షిణ బస్తర్ కార్యదర్శి గంగా పేరిట విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు.



## ఈ నెల 20న ప్రజావాణి రద్దు

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): ఈ నెల 20న సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి సోమవారం ప్రజా సమస్యలపై కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు
తెలిపారు.అధికారులందరూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలు అమలుకు అధికారులు సర్వే కార్యక్రమాలలో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తెలిపారు.

# సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన ఖిల్లా పార్క్

## ఎమ్మెల్యే బాలునాయక్ చేతుల మీదుగా ప్రారంభం..



దేవరకొండ, జనవరి 18 (జనంసాక్షి)
దేవరకొండ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు ఆహ్లాదం, మానసిక ప్రశాంతత కల్పించడానికి, ప్రకృతి ఆహ్లాదాన్ని ఆకర్షణీయమైన అనుభూతులను కుటుంబ సమేతంగా ఆస్వాదించేందుకు పార్క్ (ఉద్యనవనం ) దోహదపడతాయని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ పేర్కొన్నారు. పట్టణ ప్రజలకు ఖిల్లా ప్రాంతంలో విజ్ఞానం,వినోదం, ఆహ్లాదంతో కూడిన పార్కు ను శనివారం దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ప్రారంభించారు.2018 లో ఐదు కోట్ల రూపాయలతో ప్రారంభమై సరికొత్త రీతిలో ఈ పార్కును నేటి నుండి పర్యాటకులు వినియోగించేలా ఏర్పాటు చేశారు. పార్కులో పూల మొక్కలతో పాటు పచ్చదనాన్ని పెంపొందించేలా పలు కొన్ని రకాల మొక్కలను నాటారు.పార్కులో సందర్శకులు నడిచేందుకు చుట్టూ వాకింగ్ ట్రైల్స్, చిన్నపిల్లల ఆట వస్తువులు, ఓపెన్ జిమ్, డ్రిప్ ఇరిగేషన్ ద్వారా వాటర్ ఫాల్స్ లో ఏర్పాటు చేశారు.పిల్లలు ఆటలు ఆడేందుకు ఆట పరికరాలు ఏర్పాటు చేయడంతో నేటితో సెలవు రోజుల్లో పార్కుల్లో సందడి కనిపియ్యనుంది.ఖిల్లా పార్కుల్లో సందర్శించే పెద్దవారికి పది రూపాయలు ఫీజు చెల్లించాల్సి ఉంటుందని, చిన్నపిల్లలకు ఎటువంటి ఫీజు ఉంటదని సంబంధిత శాఖ అధికారులు వెల్లడించారు. పోలీస్ మరియు మున్సిపల్ శాఖ బందోబస్తును ఏర్పాటు చేసి, నిబంధనలకు విరుద్ధంగా పార్కులో మందుబాబులు, ఆకతాయిలు, సందర్శకులకు ఇబ్బంది కలిగించే పనులు చేస్తే సహించబోమని, అటువంటి వారిపై తగిన చర్యలు ఉంటాయని వెల్లడించారు. సాయం కాలం వేళ కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరంగా గడపాల్సిన పార్క్ కి కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క సందర్శకులపై ఉందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ ,కమిషనర్ వై సుదర్శన్, వైస్ చైర్మన్ మహమ్మద్ రహత్ అలీ,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేట్ సిరాజ్ ఖాన్, పట్టణ అధ్యక్షులు మెహమ్మద్ యునుస్,మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, సీఐ నర్సింహులు, ఎస్ ఐ రమేష్ అజ్మీరా,మున్సిపల్ కౌన్సిలర్లు,మున్సిపల్ శాఖ అధికారులు, సిబ్బంది,పార్టీ కార్యకర్తలు, సందర్శకులు, పాల్గొన్నారు.



## గుండాల మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

గుండాల,జనవరి18(జనం సాక్షి)
గుండాల మండల కేంద్రంలో శనివారం పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం గుండాల ఎమ్మార్వో ఆఫీస్ నందు సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం ఇటీవల చనిపోయిన ఎస్కే అస్గర్ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మండలంలో జరిగిన పి ఎస్ ఆర్ పివిఆర్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ టోర్నీలో విజేతలుగా నిలిచిన జట్టు సభ్యులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం అభివృద్ధికి ఎల్లప్పుడు పాటుపడతానని పేర్కొన్నారు. క్రికెట్ టోర్నీలో గెలిచిన క్రీడాకారులకు అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోడేముత్యం చారి, ఎస్కే ఖదీర్, దారా అశోక్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# న్యూ లక్ష్మీపురం కేజీబీవీ ని సందర్శించిన తాసిల్దార్ సునీతా

**కోతుల బెడద లేకుండా ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటాం**

**మెనూ బోర్డు ప్రకారం విద్యార్థినులకు ఆహారం అందించాలి**

**పాఠశాల ఆవరణలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి**

ముదిగొండ, జనవరి 18, (జనంసాక్షి) :
ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ముదిగొండ మండల తహశీల్దార్ సునీతా ఎలిజిబెత్ సందర్శించారు పాఠశాల ఆవరణలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థినులకు మెనూ ప్రకారం శుచి, రుచిగా భోజనం అందించాలని అన్నారు. సిబ్బందికి పలు విషయాలపై సూచనలిచ్చారు అనంతరం విద్యాలయంలో కోతుల బెడద ఉండడంతో కోతుల బెడద లేకుండా ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు.వారి వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసన్న కుమార్,



కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఇందిరా,సిబ్బంది తదితరులు ఉన్నారు.



## అనాధలకు అన్న ప్రసాదం వితరణ

భద్రాచలం జనవరి 18 (జనం సాక్షి):
పట్టణంలోని అనాధలకు పోతుగుంట్ల కోటేశ్వరరావు జ్ఞాపకార్థం వారి కుమారులు, ఆటో జేఏసీ నాయకులు అన్న ప్రసాదాన్ని వితరణగా. అందించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జేఏసీ అధ్యక్ష కార్యదర్శులు శంకర్, సురేష్, కొత్త మార్కెట్ ఆటో యూనియన్ అధ్యక్షుడు భాషా తదితరులు పాల్గొన్నారు.ఇ

# డార్మెంటరీ, డైనింగ్ హాల్స్ ను ప్రత్యేక డిజైన్తో నిర్మిస్తాం

## ఐటిడిఏ పిఓ బీ రాహుల్

భద్రాచలం, జనవరి18 (జనం సాక్షి):
గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు చదువుతోపాటు వారికి కావలసిన సౌకర్యాలు కల్పించడానికి విశాలంగా ఉండే డార్మెటరీ, డైనింగ్ హాల్స్ ను ప్రత్యేక డిజైన్ తో నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని ఐటిడిఏ పిఓ బి. రాహుల్ అన్నారు. శనివారం స్థానిక గిరిజన సంక్షేమ శాఖ బాలుర, బాలికల ఆశ్రమ పాఠశాలలు, లైబ్రరీని ఆయన సందర్శించారు. ప్రత్యేక డిజైనింగ్ ద్వారా నిర్మించే డైనింగ్ హాల్, డార్మెటరీ, లైబ్రరీలో పాఠకులు కూర్చొని చదివే విధంగా రూమ్ ల నిర్మాణం కొరకు ఐటీడీఏ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు డార్మెటరీ, డైనింగ్ హాల్ నిర్మాణం చేపట్టడానికి ప్రత్యేకంగా హైదరాబాదు నుండి డిజైనర్లను తీసుకురావడం జరిగిందని, వారి సమక్షంలో డైనింగ్ హాల్, డార్మెటరీ, లైబ్రరీలో పాఠకులు చదవడానికి కూర్చునే హాలు కొరకు ఎంతవరకు స్థలం కావాలో పరిశీలించి పాఠకులకు, పిల్లలకు ఇబ్బందులు కలగకుండా ప్రశాంతంగా కూర్చొని భోజనాలు చేసే విధంగా, రాత్రిపూట ప్రశాంతంగా పడుకునే విధంగా డార్మెటరీ, డైనింగ్ హాల్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కొత్త తరహా డైనింగ్ హాల్ డార్మెటరీ పిల్లలకి అనుగుణంగా ఉంటే అన్ని పాఠశాలల్లో ఇదే తరహా డైనింగ్ హాల్, డార్మెట్రీలు నిర్మాణం చేపడతామని అన్నారు. అలాగే భద్రాచలం లైబ్రరీలో పాఠకులు విశాలంగా కూర్చొని చదువుకునేలా హాలు కూడా నిర్మాణం చేపడతామని అన్నారు. అనంతరం కెసిఆర్ కాలనీలోని గ్రామపంచాయతీ ద్వారా నడపబడుతున్న నర్సరీని సందర్శించి ప్రజలకు



అవసరమయ్యే మొక్కలు పెంచాలని, వివిధ రకాల పండ్ల మొక్కలు, మునగ చెట్లు, వెదురు మొక్కలు పెంపకం చేపట్టాలని నర్సరీ నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటీడీవో అశోక్ కుమార్, డి ఈ హరీష్, టీఎస్ శ్రీనివాస్, జిపిఈఓ శ్రీనివాస్, ఏపీఎం అపర్ణ, హెచ్ఎంలు వెంకటేశ్వర చారి, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ సర్వేలో పాల్గొన్న తహశీల్దార్, ఎంపీడీఓ, ఏవో



ముదిగొండ, జనవరి 18, (జనంసాక్షి):
ముదిగొండ మండల పరిధిలోని పలు గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు కొత్త పథకాలు గురించి ఫీల్డ్ సర్వే జరుగుతుండడంతో సర్వే సమగ్రంగా నిర్వహిస్తున్నారా లేదా అని చిరుమర్రి,న్యూ లక్ష్మీపురం, సువర్నాపురం తదితర గ్రామాల్లో రైతు భరోసా,వ్యవసాయ భూములను,వెంచర్లను పర్యవేక్షిస్తూ ఫీల్డ్ సర్వే ని పరిశీలించిన తహశీల్దార్ సునీతా ఎలిజిబెత్, ఎంపీడీఓ శ్రీధర్ స్వామి,మండల వ్యవసాయాధికారి వేణు యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెరిఫికేషన్లో భాగంగా అధికారులు ఇండ్లకు సర్వే కోసం వస్తారని.. గ్రామ ప్రజలు అందుబాటులో ఉండాలని సూచిస్తున్నారు. గ్రామ కార్యదర్శి ద్వారా ప్రజలకు ఇప్పటికే సమాచారం తెలియజేసినట్లు తెలిపారు. వారి వెంట ఏఈఓ లిఖిత,గ్రామ పంచాయితీ సెక్రటరీలు తదితరులు ఉన్నారు.



# ఉల్లాసంగా... ఉత్సాహంగా విద్యార్థినీ విద్యార్థులతో పిక్నిక్

**కిన్నెరసాని ప్రాజెక్టును సందర్శించిన ముత్యాలంపాడు పాఠశాల విద్యార్థులు**

టేకులపల్లి, జనవరి 18 (జనం సాక్షి):
టేకులపల్లి మండలంలోని ఎంపీపీఎస్ ముత్యాలంపాడు హెచ్ సి పాఠశాలలోని విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు ఎల్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో కిన్నెరసాని ప్రాజెక్టుకు పిక్నిక్ ప్రోగ్రాం ఏర్పాటు చేసి ఆహ్లాదకరమైన వాతావరణంలో కిన్నెరసాని అందచందాలను తిలకించారు. పిల్లలు ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా కేరింతలు కొడుతూ ఆటపాటలతో అలరించారు. కిన్నెరసాని లోని బోటి షికారు, జూ పార్కులోని జింకలు, దుప్పులు, కుందేళ్ళను చూశారు. అద్దాలమేడను, ప్రాజెక్టు పైన చూడవలసిన కిన్నెరసాని అందాలను చూసి పిల్లలందరూ ఎంతో ఆనందపడ్డారు. చక్కగా అందరూ భోజనాలు చేసి, కాసేపు ఆటపాటలతో చక్కగా ఆనందించారు. ఉపాధ్యాయులు కిన్నెరసాని లోని అన్ని ప్రదేశాలను చూపిస్తూ పిల్లలకు వివరించారు.



## ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

### సీఐ ఎల్ రవీందర్

గుండాల,జనవరి18(జనం సాక్షి )
రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచనల మేరకు గుండాల మండలంలో గుండాల గ్రామంలో వాహనదారులకు గుండాల సిఐ ఎల్ రవీందర్ ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సిఐ రవీందర్ మాట్లాడుతూ మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. మద్యం త్రాగి వాహనాలు నడపరాదని,మానవ తప్పిదం వల్లే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. మితిమీరిన వేగం హెల్మెట్ లేకుండా ప్రయాణించడం రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.

## ప్రజల వద్దకే పాలన ను తీసుకువచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్



భద్రాచలం జనవరి 18 (జనం సాక్షి):
తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల కాలంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన ఘనత దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కి దక్కుతుందని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. శనివారం స్థానిక కూనవరం రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ ఎన్టీఆర్ అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు గిరిజన, దళిత, బిసి వర్గాల మహిళలకు చేరువయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ అజీమ్, కంభంపాటి సురేష్ కుమార్, కుంచాల రాజారాం , కోనేరు రాము , అడుసుమల్లి జగదీష్, చల్లగుళ్ళ నాగేశ్వరరావు, కొర్లపాటి రాము, దేశప్ప, అబ్బినేని శ్రీనివాసరావు, తాళ్లూరు చిట్టిబాబు, దాసయ్య, టి శ్రీనివాసరావు, రేపాక రాంబాబు, తాత సీత, గౌతమి, అచ్యుతరావు, పోటు వెంకటేశ్వర్లు, కొడాలి వెంకటేశ్వర్లు, రాంబాబు, కొడాలి చంటి, కొండవీటి అశోక్ కుమార్, తూము శ్రీను, టిఆర్ఎస్ నాయకులు ఆకోజు సునీల్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పరిమి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జనం సాక్షి క్యాలెండర్ ను ఆవిష్కరించిన తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో రామకృష్ణ..



పినపాక, జనవరి 18(జనం సాక్షి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో రామకృష్ణ జనం సాక్షి నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పత్రిక యాజమాన్యాలు పనిచేయాలని, వాస్తవిక విషయాలతో కూడిన కథనాలను ప్రచురించే విధంగా పత్రికా యాజమాన్యాలు కృషి చేయాలని, అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేయడంలో పత్రికారంగం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి, అధికారులకు సమన్వయకర్తగా ముఖ్య భూమిక పోషిస్తున్న జనం సాక్షి పత్రిక యాజమాన్యాన్ని, పినపాక మండల విలేఖరి గొడిశాల చంద్రం ను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వరరావు, సీనియర్ సహాయకులు కబ్బాకుల రమేష్, సివిల్ సప్లై అధికారి శివ, బిల్లా నాగేందర్, నిటా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## లక్కీడ్రా విజేతలకు బహుమతులు పంపిణీ చేసిన ఆర్డీవో రాజేందర్

కల్లూరు జనవరి 18(జనం సాక్షి)

. కల్లూరు పట్టణంలో గల ఫెడ్డో బేకరీ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా లక్కీ డ్రా నిర్వహించగా విజేతలకు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎల్ రాజేందర్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి చేతుల మీదగా డ్రా తీసి విజేతలకు శుక్రవారం రాత్రి బహుమతులు అందజేశారు.మొదటి బహుత్ ని వాషింగ్ మిషన్ కల్లూరు కు చెందిన వి చైత్ర, ద్వితీయ బహుమతి మిక్సీని నవ్య తృతీయ బహుమతి ఆపిల్ వాచ్ ను ఆర్ వంశీ లు గెలుచుకున్నారు. కార్యక్రమంలో బేకరీ యాజమాన్యం ఉస్మాన్ ,హుస్సేన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు భాగం ప్రభాకర్ రావు యసా శ్రీకాంత్ ,మేకల సాంబశివరావు, బోల్లెపోగు రవికుమార్, పరిమి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం జరుగుతుంది

### - ఖమ్మం రూరల్ తహసిల్దార్ రాంప్రసాద్



తెలంగాణ ప్రభుత్వంలో ఇంటింటి సర్వేలో (కులగణన)రే షన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకొని పేరు రాకపోయినా వారు కూడా ఆందోళన చెందవద్దు రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం జరుగుతుందని రూరల్ మండల తహసిల్దార్ రాంప్రసాద్ పేర్కొన్నారు. రేషన్ కార్డుల సర్వే జరుగుతున్న నేపథ్యంలో కొంతమంది తమ పేర్లు రాలేదని ఆందోళన చెందుతున్నారని, కావున ఇప్పుడు పేరు రాలేదని ఆందోళన చెందవద్దని ఈ ప్రక్రియ నిరంతరం జరుగుతుందని,మరోసారి అర్హులైన వారి నుండి దరఖాస్తు తీసుకొని రేషన్ కార్డు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.



## ఐదు సంవత్సరాల లోపు పిల్లలు వ్యాధినిరోధక టీకాలు తీసుకోవాలి

### డిఎం అండ్ హెచ్ ఓ



చంద్రుగొండ, జనవరి 18 ( జనం సాక్షి): ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరూ వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం డిఎం అండ్ హెచ్ ఓ భాస్కర్ నాయక్ సూచించారు. శనివారం చంద్రుగొండ మండలం లోని అయ్యన్నపాలెం సబ్ సెంటర్ను ఆకస్మికంగా చేశారు. అక్కడ జరుగుతున్న వ్యాక్సినేషన్ ప్రోగ్రాం ని పరిశీలించి తగు సూచనలు చేశారు. దానికి సంబంధించిన రిజిస్టర్స్, రికార్డ్స్ ను తనిఖీ చేశారు. అక్కడికి వచ్చిన వారితో మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య సేవలు ఎలా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్ఓ బాలాజీ సిహెచ్ఓ నాగభూషణం చంద్రుగొండ వైద్యాధికారిణి డాక్టర్ తనుజ ,సూపర్వైజర్ బుజ్జమ్మ ,ఏఎన్ఎం పుల్లమ్మ, ఆశ రుక్మిణి, లక్ష్మీలు పాల్గొన్నారు.

## జోనెబోయిన ట్రస్ట్ ద్వారా దివ్యాంగుడికి వీల్ చైర్ వితరణ...



పెనుబల్లి, జనవరి 18(జనం సాక్షి ) రెండుకాళ్లు పనిచేయకపోవడంతో మంచానికే పరిమితమైన దివ్యాంగుడికి శనివారం జోనె బోయిన ట్రస్ట్ నిర్వాహకురాలు జోనెబోయిన అన్నపూర్ణ వీల్ చైర్ ను వితరణగా అందజేశారు, పెనుబల్లి మండలం పాతకారాయిగూడెం తండాకు చెందిన గుగులోతు భద్రు కు చిన్నతనం నుండి ఒక కాలు పనిచేయకపోయిన కష్టపడి డిగ్రీ పూర్తి చేసి బిఇడి లొ జాయిన్ అయ్యాడు, బి ఇ డి పూర్తిచేసే సమయానికి రెండవ కాలు కూడా చచ్చుపడిపోయి మంచానికే పరిమితం అయ్యాడు, దీనితో పరీక్షలు రాయలేక బిఇడి కోర్సు పూర్తిచేయలేదు, పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోగా అధికారులు మంజూరు చేయలేదు,తన భార్య కూలీ కి వెళితేకానీ ఇంట్లో పూటగడవని పరిస్థితి,తనకు వీల్ చైర్ అవసరం వుందని మండాలపాడు గ్రామానికి చెందిన జోనేబోయిన అన్నపూర్ణ ని సంప్రదించగా తను నిర్వహించే జోనేబోయిన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 7వేలు రూపాయలు విలువైన వీల్ చైర్ నుఅందచేశారు, ఈ సందర్భంగా వారు అన్నపూర్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు సంక్షేమ పథకాలు

### కాంగ్రెస్ నాయకుడు సురభి రాజేష్

ములకలపల్లి, జనవరి 18 జనంసాక్షి : ములకలపల్లి మండలం జగన్నాధపురం లో జరుగుతున్న కొత్త రేషన్ కార్డు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మరియు ఇందిరమ్మ ఇళ్ల సర్వేను నిన్న అకస్మాత్తుగా పరిశీలించిన అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గారి ఆదేశాల మేరకు జగన్నాధపురం లో జరుగుతున్న కొత్త రేషన్ కార్డు సర్వే ను పరిశీలించిన కాంగ్రెస్ నాయకుడు సురభి రాజేష్ జగన్నాధపురం గ్రామపంచాయతీలో కొత్తగా 169 కుటుంబాలు రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్నాయని ఆ కుటుంబాలకు సర్వే నిర్వహిస్తున్న సెక్రటరీ ఇబ్రహీం తెలిపినట్లు ఆయన అన్నారు ఈనెల 22వ తేదీన జరగబోయే గ్రామసభలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఆమోదించబడి 26వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న కొత్త రేషన్ కార్డుల పంపిణీ ద్వారా అందజేయనున్నట్లు తెలిపారు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గారి నాయకత్వంలో అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు రైతు భరోసా నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇళ్లు అందుతాయని అన్నారు సర్వేలు పంచాయతీ సెక్రెటరీ ఇబ్రహీం సూపర్ వైజర్ సురేష్ ఎన్ ఎస్ యు ఐ ములకలపల్లి మండల అధ్యక్షుడు గుంటూరు సాయిరాం ఉన్నారు.



## సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి- సిపిఎం




పెనుబల్లి, జనవరి 18(జనం సాక్షి ) పెనుబల్లి మండలం చలమాల సూర్యనారాయణ భవనంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం నల్లమల అరుణ ప్రతాప్ అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి పాల్గొనిమాట్లాడుతూ మహాసభలు ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరగనున్నాయని, ఆ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం గడిచిన ప్రజా సమస్యల పరిస్థితి ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందని వాటి పరిష్కారం కోసం మహాసభల్లో సమగ్రంగా చర్చించనున్నట్లు తెలిపారు, ఈ మహాసభల్లో పోరాటాల రూపకల్పన చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు చలమాల విట్టల్ రావు, పెనుబల్లి మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, పార్టీ మండల కమిటీ సభ్యులు మిట్టపల్లి నాగమణి, చెమట విశ్వనాథం, భూక్య ప్రసాద్, చలమాల నరసింహారావు, కండెసత్యం,చిలక రామచంద్రు, కలకోట అప్పారావు,తదితరులు పాల్గొన్నారు.







కల్లూరుఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రజల్లో రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చి తెలుగు జాతి కీర్తి ప్రతిష్టలను ప్రపంచవ్యాప్తంగా చాటిన మహోన్నత వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత పద్మశ్రీ ఎన్టీ రామారావుఅని పలువురు వక్తలు స్పష్టం చేశారు. పేద బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం సినీ రాజకీయ రంగాలలో ఎదురులేని వ్యక్తిగా రాణించిన రారాజు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలను రాజకీయంగా ఉన్నత స్థాయికి తీసుకెళ్లి సమాజంలో సముచిత స్థానం కల్పించిన మహనీయుడు , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత.నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలను రాజకీయాలకు అతీతంగా కల్లూరు మండల వ్యాప్తంగా, పలుగ్రామాలలో తెలుగుదేశం పార్టీ, కాంగ్రెస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.



చర్ల ఎన్టీఆర్ 29వ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి



## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

ఖమ్మం, (జనంసాక్షి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని %చీ=% సర్కిల్ వద్ద నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహానికి భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగువారి ఖ్యాతిని ప్రపంచ నలుమూలల తెలియజేసిన మహనీయుడు స్వర్గీయ ఎన్ టి రామారావు ని రాజకీయాలలో నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన మహానుభావుడని అన్నారు. అటువంటి నాయకుని పైన కూడా ఈ రోజుల్లో ఉన్న నాయకులు అవాకులు చవాకులు పేలుతున్నారని, ఎంఐఎం ఎమ్మెల్యేగా ఉన్న అక్బరుద్దీన్ ఓవైసీ గతంలో ఒక సందర్భంలో మాట్లాడుతూ ఎన్టీఆర్ ఘాటును తొలగిస్తామని అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. ఆ సందర్భంలో భారతీయ జనతా పార్టీ స్పందిస్తూ ఎన్టీఆర్ ఘాటును తొలగించే ప్రయత్నం చేసినట్లయితే దారుసలామును కూల్చివేస్తామని బండి సంజయ్ చెప్పినటువంటి వ్యాఖ్యలు గుర్తు చేశారు. అదేవిధంగా మునుగోడు ఎమ్మెల్యే గా ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ ఘాటును తొలగించాలని వివాదాస్పద వ్యాఖ్యలు చేయటం చూస్తా ఉంటే కాంగ్రెస్ పార్టీ దివాలా కోరు రాజకీయాలకు ఇది ఒక నిదర్శనంగా ఉందని మహనీయులపై వ్యాఖ్యలు చేసేటప్పుడు ఆలోచించి మాట్లాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిలు శ్యామ్ రాథోడ్, నున్న రవికుమార్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, ఖమ్మం టూ టౌన్ అధ్యక్షులు ధనాకుల వెంకటనారాయణ యాదవ్, జిల్లా నాయకులు భద్రం, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖా సత్యనారాయణ యాదవ్, ఎడ్యుకేషన్ సెల్ జిల్లా కన్వీనర్ ఆచంటి కోటేశ్వరరావు, వన్ టౌన్ ప్రధాన కార్యదర్శి డికొండ శ్యామ్,ఖమ్మం త్రీ టౌన్ ఉపాధ్యక్షులు దార్ల శంకర్ గౌడ్, ఖమ్మం అర్బన్ టౌన్ ప్రధాన కార్యదర్శి వల్లాల రమేష్, జిల్లా నాయకులు అనగాని రామారావు, తదితరులు పాల్గొన్నారు.



ఇల్లందు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా తలసేమియా పిల్లల కోసం ఇల్లందు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సుమారు 100 మందితో మెగా రక్తదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



## సదా మిమ్మల్ని స్మరించుకుంటాం

ఖమ్మం, (జనం సాక్షి):
తెలుగు వారి ఆత్మగౌరవ ప్రతీక స్వర్గీయ నందమూరి తారకరామారావు 29 వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం బైపాస్ రోడ్ ఎన్టీఆర్ సర్కిల్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు చింతనిప్పు కృష్ణ చైతన్య పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్టీఆర్ 29 వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ యుగపురుషుడు ఎన్టీఆర్ కి కేంద్ర ప్రభుత్వం వెంటనే భారత రత్న ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమాన సంఘం బాధ్యులు ఉన్నారు.



చంద్రుగొండ( అశ్వారావుపేట ) ఉమ్మడి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆరాధ్యుడని అశ్వరావుపేట శాసనసభ్యులు ఆదినారాయణ కొనియాడారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ స్వగ్రామం గండుగులపల్లి ప్రధాన సెంటర్లో నందమూరి తారక రామారావు విగ్రహానికి ఆయన వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



చంద్రుగొండలో నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆయా గ్రామాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.



ఖమ్మం, ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులూ వనమా వాసు సౌజన్యంతో అన్నదాన కార్యక్రమం





టేకులపల్లి, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి పురస్కరించుకుని టేకులపల్లి లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలి

**○క్రీడాకారులు తమ ప్రతిభతో జాతీయ స్థాయికి ఎదగాలి**

**○ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**




పాల్వంచ, జనవరి 18 (జనంసాక్షి) :
గెలుపు, ఓటమిని క్రీడాకారులు సమానంగా తీసుకొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు క్రీడాకారులకు సూచించారు. పాల్వంచ పట్టణ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన కోకో, కబ్బడి ఆటలలో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని సాంబశివరావు బహుమతులు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి జిల్లాలో క్రీడాకారులకు కొదువలేదని, వారికి కావాల్సిన సదుపాయాలు, సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మ మాట్లాడుతూ కాలేజీకి ప్రహరీ గోడ ఇతర సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలోనూ ప్రతిభ కనబర్చి జిల్లాకు వన్నె తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహశీల్దార్ వివేక్, అధ్యాపకులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబు, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, సిపిఐ నాయకులు మన్నెం వెంకటేశ్వరరావు, విజయ్, ముత్యాల కిరణ్ కుమార్, గిరి, యాకయ్య, ఆదినారాయణ, రామ్ చందర్, తదితరులు పాల్గొన్నారు.




## వాసవి క్లబ్ సాంప్రదాయాల పండుగలు జిల్లా ఇంచార్జ్ గా వీరవెల్లి శ్రీలత

నేరేడుచర్ల (జనంసాక్షి):
వాసవి క్లబ్ జిల్లా సంస్కృతి సాంప్రదాయాల ఇన్చార్జిగా వీరవెల్లి శ్రీలత 2025 సంవత్సరానికి గాను ఎంపిక అయినట్లు శనివారం శనివారం ఆమె విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాసవి క్లబ్ అంటే సేవలకు మారుపేరు, సేవలే కాకుండా మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు పండుగలు ఉత్సవాలు వేడుకలు వాటి విశిష్టత భవిష్యత్ తరాలకు అందించడం మన బాధ్యత అని ఆమె అన్నారు. గత పది సంవత్సరాలుగా వాసవి క్లబ్ లో ఉంటూ 2023 సంవత్సరంలో వాసవి వనిత క్లబ్ నేరేడుచర్ల అధ్యక్షురాలుగా పదవి బాధ్యతలు స్వీకరించి ఇంటర్నేషనల్ అధ్యక్షురాలు చేతుల మీదుగా బెస్ట్ వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ అవార్డు అందుకున్నారు .2024 క్లబ్ జోన్ చైర్మన్ బాధ్యతలు నిర్వహించి బెస్ట్ జోన్ చైర్మన్ అవార్డు తీసుకున్నారు. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ట్రైనర్ గా మోటివేషనల్ స్పీకర్ గా అనేక విద్యాసంస్థల్లో విద్యార్థిని విద్యార్థులను చైతన్య పరుస్తూ మోటివేషన్ క్లాసెస్ను కండక్ట్ చేస్తున్నారు, బాల సురక్ష వాలంటీర్ గా ఆడపిల్లలకు ఏ విధంగా రక్షణ కల్పించాలి అని తరగతులను నిర్వహిస్తున్నారు.నేరేడుచర్ల పట్టణంలో ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు చేస్తూ ఇటు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ అటు వాసవి క్లబ్ లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు పొందారు, తను చేస్తున్న సేవలను గుర్తించి వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి ఈ సంవత్సరం వాసవి క్లబ్ లో సాంప్రదాయాలు పండుగలు డిస్టిక్ ఇన్చార్జిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఇన్చార్జిగా నియామకం పట్ల స్థానిక వాసవి క్లబ్ వనితా క్లబ్ , ఆర్యవైశ్య సంఘం పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.





## రైతు భరోసా కి పకడ్బందీగా సర్వే

### జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్

శాలిగౌరారం జనవరి 18 (జనం సాక్షి)
శాలిగౌరారం మండలంలోని వల్లాల గ్రామంలో జరుగుతున్న రైతు భరోసా కి సంబంధించిన సర్వేలో భాగంగా నల్గొండ జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ పాల్వాయి శ్రవణ్ కుమార్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సేద్యం కాని భూములను గుర్తింపు చేసి సర్వే నిర్వహించాలని మండల సిబ్బందికి సూచనలు ఇవ్వడంతో పాటు సర్వేను షెడ్యూల్లోపు పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. అదేవిధంగా అక్రమ లేఅవుట్లు, ఇల్ల స్థలాలు, లేదా రోడ్లు పరిశ్రమలు గోదాములు మైనింగ్ ఎనెలు ప్రభుత్వం సేకరించిన అన్ని రకాల భూముల వంటి వ్యవసాయ సేద్యం కానీ భూములకు రైతు భరోసా అమలు కాదని తెలిపారు.ఈ కార్యక్రమంలో శాలిగౌరారం మండల వ్యవసాయ అధికారిని సౌమ్య శృతి ఏఈఓ శ్రవణ్ మరియు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## పల్లెల్లో పడకేసిన పారిశుధ్యం..!

- పట్టించుకోని గ్రామ ప్రత్యేక అధికారి,పంచాయతీ కార్యదర్శి
- మండల కేంద్రంలో ఎక్కడ చూసినా చెత్త చెదారమే

పి.ఏ.పల్లి,జనవరి 18 (జనంసాక్షి)
పి.ఏ.పల్లి మండల కేంద్రంలో ప్రధాన రహదారి గుండా, కమ్యూనిటీ హాల్ గోడ వెంబడి నిత్యం చెత్తాచెదారం కళ్లకు కనిపిస్తున్న కూడా గ్రామ ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.కిరాణం షాప్ నిర్వాహకులు రోడ్ల వెంబడి మరియు కమ్యూనిటీ హాల్ గోడ వెంబడి చెత్తాచెదారం వేయడంతో అక్కడ పందులు గుంపులు గుంపులుగా చేరడంతో దుర్వాసన వెదజల్లుతుంది.ఆ చెత్త చెదారం ఉన్న రహదారుల గుండా వెళ్లాలంటే ప్రజలు దుర్వాసన భరించలేక ఇబ్బంది పడుతున్నారు.ఇదే విధంగా ఉంటే ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని ప్రజలు అనుకుంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్ల వెంబడి,కమ్యూనిటీ హాల్ గోడ వెంబడి ఉన్న చెత్త,చెదారాన్ని తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## కేజీబీవీ లో వంట మనిషి పోస్టుకు దరఖాస్తులు ప్రారంభం..

శాలిగౌరారం జనవరి 18 (జనం సాక్షి)
శాలిగౌరారం మండల పరిధిలోని తిరుమలారాయినిగూడెంలో ఉన్నటువంటి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో (కేజీబీవీ) వంటమనిషి కొరకు దరఖాస్తులు ప్రారంభమైనట్లు మండల విద్యాధికారి ఏం.సైదులు తెలిపారు.దరఖాస్తు కొరకు కావాల్సిన అర్హత పదవ తరగతి ఉత్తీర్ణులై 18 నుండి 45 సంవత్సరాల వయసు కలిగి ఉండాలని వంట చేయు అనుభవం కలిగి ఉన్న వారు తేదీ:20/01/2025 మరియు 21/01/2025 తేదీలలో సాయంత్రం ఐదు గంటల వరకు సంబంధిత కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఎస్.ఓ కి దరఖాస్తు అందజేయాలని కోరారు.

# పి.ఏ.పల్లి పశు వైద్యశాల భవనానికి సుస్తి చేసింది

**○పూర్తిగా శిథిలమైన వైద్యశాల భవనం స్లాబ్**

**○బిక్కుబిక్కుమటూ మూగజీవాలకు వైద్యం చేస్తున్న సిబ్బంది**

పి.ఏ.పల్లి,జనవరి 18 (జనంసాక్షి)
పి.ఏ.పల్లి మండల కేంద్రంలోని పశు వైద్యశాల భవనానికి సుస్తి చేసింది.వివరాలకు వెళ్తే మండల కేంద్రంలోని పశు వైద్యశాల భవనాన్ని గత 45 సంవత్సరాల క్రితం కట్టారు.ఆనాడు ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు డి.రవీందర్ నాయక్ ప్రారంభోత్సవం చేశారు. కానీ నేడు ఆ భవనం కాలం చెల్లి పూర్తిగా శిథిలావస్థ స్థితిలోకి చేరుకుంది.స్లాబు పైభాగం పూర్తిగా శిథిలమై పెచ్చులూడి పడుతుంది.ఇక వర్షం వస్తే అంతే సంగతులు.ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది రోజురోజుకు బిక్కువిక్కుమంటూ గడుపుతూ మూగజీవాలకు వైద్యం చేస్తున్నారు.శిథిలమైన భవనం ఎప్పుడు కూలి మా ప్రాణాలు పోతాయోనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పనిచేస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం,సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి నూతన భవనాన్ని మంజూరు చేసేనా లేక మరమ్మత్తులు చేసేనా.? వేచి చూడాలి మరి..!








## ప్రశాంతంగా నవోదయ పరీక్ష...

తుంగతుర్తి జనవరి 18 (జనం సాక్షి)
తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో శనివారం నవోదయ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారి బోయిన లింగయ్య తెలిపారు. ఈ మేరకు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మొత్తం 208 మంది విద్యార్థుల కు గాను అందులో 153 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 55 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు తెలిపారు. ఇట్టి పరీక్షలకు చీఫ్ సూపర్డెంట్ గా ఏ ప్రవీణ్ కుమార్ సిఎల్ఓ గా విష్ణు విధులు నిర్వహించారని తెలిపారు ఇట్టి పరీక్షలకు నవోదయ విద్యాలయం చెలకుర్తి ప్రధాన చార్యులు ఆర్ నాగభూషణం. సందర్శించినట్టు తెలిపారు.



# ఎన్నికల సర్వేలకు కేరాఫ్ జనం సాక్షి

- నిజాలు నిర్భయంగా రాయడంలో జనం సాక్షి కీలక పాత్ర
- ప్రజలను చైతన్యవంతులను చేయడమే జనం సాక్షి లక్ష్యం
- 2025 నూతన క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బాలునాయక్



దేవరకొండ,జనవరి 18(జనం సాక్షి)
జనం నాడి పసిగట్టడంలో,ఎన్నికల సర్వేలకు కేరాఫ్ గా నిలుస్తూ..నిజాలను నిర్భయంగా రాయడంలో జనం సాక్షి కీలక పాత్ర పోషిస్తుందని,దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. శనివారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో జనం సాక్షి నూతన క్యాలెండర్ను పార్టీ శ్రేణులు, జనం సాక్షి బృందంతో కలిసి ఆవిష్కరించి, పత్రిక యాజమాన్యానికి,సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాస్తవిక విషయాలు ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజా సమస్యల పరిష్కారానికి దోహదపడుతున్న పత్రిక జనం సాక్షి అని అన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులు, పాలకుల దృష్టికి తీసుకువస్తూ, విశేష ప్రజాదరణ పొందుతుందని అన్నారు. సమాజంలో జరిగే ప్రతి ముఖ్యమైన విషయాన్ని జనం సాక్షి పత్రిక ప్రజలకు చేరవేస్తుందని తెలిపారు. వినూత్న రీతిలో వార్త కథనాలు రాసి ప్రజల మన్ననలు పొందుతున్న ఏకైక పత్రిక జనం సాక్షి అని కొనియాడారు. జనం సాక్షిలో ప్రచురించే కథనాలు చాలా బాగున్నాయని జనం సాక్షి బంధాన్ని అభినందించారు. ప్రజలకు చైతన్యవంతులను చేయడమే కాకుండా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలబడి ప్రజలకు అత్యంత వేగవంతంగా సమాచారాన్ని అందజేస్తున్న జనం సాక్షి దినపత్రిక దినదిన అభివృద్ధి చెంది ఇంకా గొప్ప స్థానంలో నిలవాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, కొండమల్లేపల్లి కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు,కోతి యుగేందర్ రెడ్డి, తుల్చా నాయక్ మాజీ సర్పంచ్ రంగయ్య గౌడ్, నాయకులు బాలు నాయక్, దస్రునాయక్,యువ నాయకులు రమేష్ నాయక్, బాబు రామ్ నాయక్, మకట్ లాల్ ,జనం సాక్షి పత్రిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నల్గొండలో ఇజ్తెమాలో లక్షల్లో పాల్గొన్న ముస్లిం సోదరులు

కొండమల్లేపల్లి, జనవరి 18 జనంసాక్షి :
నల్గొండ జిల్లా కేంద్రంలోని మునుగోడ్ రోడ్ ఈద్గాహ్ లో మూడు రోజుల పాటు జరిగే ఉమూమి ఇజ్తెమాలో రెండో రోజు సుమారు లక్షన్నరకు పైగా ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొన్నట్లు ఇజ్తెమా నిర్వాహకులు తెలిపారు.ఆధ్యాత్మిక చింతన, సన్మార్గ బోధన లక్ష్యంగా అనేక మంది ముస్లిం సోదరులు ఒకచోట కలిసి సోదర భావంతో నిర్వహించుకునే ఇజ్తెమాలో ఢిల్లీ నిజాముద్దీన్ మర్కస్ తోపాటు వివిధ ప్రాంతాల నుండి ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో ఇజ్తెమా రెండో రోజు విజయవంతంగా జరిగిందని ఆదివారం మూడోరోజు ఇజ్తెమాకు చివరి రోజు కావడం మరియు ఆదివారం ప్రభుత్వ సెలవు ఉండడం ఇజ్తెమాలో ప్రత్యేక దుఆ కార్యక్రమం ఉంటుంది కాబట్టి ఇంకా ముస్లిం సోదరులు ఎక్కువ సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. మూడు రోజుల పాటు జరగనున్న ఇజ్తెమాలో ముస్లింలు భారీగా పాల్గొంటున్న దృష్ట్యా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల వసతులు అధికారులు కల్పించారని ఇజ్తెమా జరిగే మూడు రోజులపాటు పారిశుద్ధ్యం, తాగునీటి, వసతులతో పాటు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మూడు రోజులపాటు జరిగే ఈ వేడుకలలో అల్లా మార్గం,ఇస్లాం మూలసూత్రాలు, ఖురాన్ పఠనం, ప్రేమ, దయ, సోదరభావం లాంటి అంశాలను ముస్లిం మత పెద్దలు బోధిస్తున్నారని ఇజ్తెమాలో పాల్గొనటానికి ముస్లిం సోదరులు ఇజ్తెమాను అతి ముఖ్యమైన అంశంగా భావిస్తారని తమ జీవనం సన్మార్గంలో సాగడంలో ఇజ్తెమా ముఖ్యమైన భూమిక పోషిస్తుందని ముస్లిం సోదరుల నమ్మకం అన్నారు.ఇజ్తెమాలో ఆధ్యాత్మిక బోధనలతో పాటు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నామని ప్రజల మధ్య విద్వేషాలు సమసిపోయి ప్రేమ, సోదర భావం నెలకొంటాయని ముస్లిం సోదరుల నమ్మకం అన్నారు.ఎముకలు కొరికే చలి తీవ్రత ఉన్న చిన్న పెద్ద వయస్సు తేడా లేకుండా అనారోగ్య సమస్యలు, ఉద్యోగ బాధ్యతలు, సంపాదనలు, కుటుంబ సభ్యుల ప్రేమానురాగాలను త్యాగం చేసుకొని కేవలం అల్లా మీద నమ్మకంతో సూదుర ప్రాంతాల నుండి లక్షల్లో ముస్లిం సోదరులు ఇజ్తెమాలో పాల్గొంటున్నారని ఇజ్తెమా నిర్వాహకులు తెలిపారు.ఇజ్తెమా మూడో రోజు ప్రత్యేక దుఆ కార్యక్రమం ఉన్నందున ముస్లిం సోదరులు తప్పకుండ పాల్గొనాలని ఇజ్తెమా నిర్వాహకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.




# సిపిఎం 4వ రాష్ట్రమహాసభను విజయవంతం చేయాలి

వేములపల్లి జనవరి 18 ( జనంసాక్షి):
ఈనెల 25 న సంగారెడ్డి లో జరిగే సిపిఎం 4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ అన్నారు.శనివారం వేములపల్లి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం రాష్ట్ర మహాసభలో పత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతిక్షణం పేదలప్రజలపక్షాన అలుపెరుగని ఉద్యమాలు నడిపిస్తూ ప్రజా సంక్షేమం కోసం అనేక ఉద్యమాలు చేస్తున్న సిపిఐఎం పార్టీకి ప్రజలు వెన్నుదన్నుగా నిలవాలని అయన పిలుపునిచ్చారు. జనవరి 25 వ న సంగారెడ్డి లో జరిగే బహిరంగ సభను పార్టీ నాయకులు కార్యకర్త లు సానుభూతిపరులు ప్రజా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలనికోరారు.ఈకార్యక్రమంలో పార్టీ మండల నాయకులు పాల్వాయి రాంరెడ్డి, చల్లబట్ల ప్రణీత్ రెడ్డి, అనిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వడ్డగాని సైదులుతోపాటు నంద్యాల అంజిరెడ్డి వెంకటేశం లింగయ్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సంఘం బైలా పై శిక్షణా కార్యక్రమం

కోదాడ,జనంసాక్షి:



అనంతగిరి మండల కేంద్రంలోని మండల మహిళ సమైక్య కార్యాలయం నందు ఏపిఎం లక్ష్మి ఆధ్వర్యంలో వీఓఏ లకు శనివారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెర్ఫ్ నిర్వహించే అన్ని రకాల పనులపై అన్ని గ్రామాల వివోఏ లను రివ్యూ చేసి,గ్రామసంఘం బైలా పైన శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీసీ లక్ష్మి ల్,ఏసు,వివోఏలు పాల్గొన్నారు.



# కొత్త రేషన్ కార్డుల కోసం ఆందోళన చెందొద్దు

- ప్రభుత్వం ఎలాంటి జాబితా విడుదల చేయలేదు
- ప్రతిపక్షాలు ప్రజల్ని అయోమయానికి గురి చేస్తున్నాయి
- అర్హులందరికీ ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేస్తుంది
- యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొత్త నాగరాజు

గుర్రంపోడు జనవరి 18(జనంసాక్షి)
కొత్త రేషన్ కార్డుల కోసం ఎవరు ఆందోళన చెందవద్దని గుర్రంపోడు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త నాగరాజు అన్నారు.శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కొద్ది మందికి కొత్త రేషన్ కార్డులు వచ్చాయని, ప్రభుత్వం జాబితా విడుదల చేసిందని జరుగుతున్న ప్రచారం అవాస్తవమని ఆయన అన్నారు. ప్రభుత్వం ఎలాంటి జాబితాను విడుదల చేయలేదని,ప్రస్తుతం అర్హులను గుర్తించే ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్నది ప్రజా ప్రభుత్వమని,ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తుందని అన్నారు. ప్రతి పక్షాలను ప్రజలు ఓడించి బుద్ధి చెప్పినా ఇంకా మార్పు రాలేదని,అసత్యాలను ప్రచారం చేస్తూ ప్రజలను గందరగోలానికి గురి చేస్తున్నారన్నారు.పదేళ్ళు అధికారంలో ఉన్న బిఆరెస్ పార్టీ ఏ ఒక్క పేద కుటుంబానికి రేషన్ కార్డు ఇవ్వలేదని ఆయన విమర్శించారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలి

- ఇందిరమ్మ కమిటీతో సంబంధం లేకుండా అర్హులను ఎంపిక చేయాలి
- సాగుకు యోగ్యమైన భూములకు రైతు భరోసా ఇవ్వాలి
- సిపిఐ సీనియర్ నాయకులు అలుగుబెల్లి భాస్కర్ రెడ్డి

పి.ఏ.పల్లి,జనవరి 18(జనంసాక్షి)




పి.ఏ.పల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలని సిపిఐ సీనియర్ నాయకులు అలుగుబెల్లి భాస్కర్ రెడ్డి తెలిపారు.విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీతో సంబంధం లేకుండా అర్హులను ఎంపిక చేయాలని ఆయన అన్నారు. పార్టీలకతీతంగా నిరుపేదలకు,ఇల్లు లేని కుటుంబాలకు ఇండ్లను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సాగుకు యోగ్యమైన భూములకు రైతు భరోసా ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం చేసిన తప్పులనే చేయకుండా నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు త్వరగా మంజూరు చేయాలని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని ఆయన అన్నారు.లేనిపక్షంలో సిపిఐ పార్టీ పక్షాన పోరాటాలు ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# సమాజరుగ్మతలపై జనంపక్షం జనంసాక్షి

## మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మాడ్గులపల్లి జనవరి 18 (జనంసాక్షి) సమాజంలోనిరుగ్మతలను రూపుమాపేందుకు తెలంగాణ స్వరాష్ట్రసమరయోదపత్రిక జనం సాక్షి దినపత్రికజనపక్షం వహించడం అభినంద నీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలం, తోపుచర్ల గ్రామంలో నిర్వహించిన మనఊరు-మన ఎమ్మెల్యే కార్యక్రమంలో తెలంగాణ స్వరాష్ట్ర సమరయోదపత్రిక జనంసాక్షి దినపత్రిక ముద్రించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను స్థానిక నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సమాజంలోని రుగ్మతలను రూపుమాపి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు జన సాక్షి దినపత్రిక సామాన్య జనాల పక్షాన నిలబడాలని ఆయన కోరారు. ప్రజా సమస్యలపైరాజీలేని అక్షరపోరాటమే ధ్యేయంగా వినూత్న కథనాలను ప్రచురిస్తూ అనతికాలంలోనే పాఠకుల ప్రేమాభిమానాలను చూరాగొన్న తెలంగాణ స్వరాష్ట్ర సమరయోదపత్రిక జనంసాక్షి భవిష్యత్తులో రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి అత్యున్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జనంసాక్షి దినపత్రిక యాజమాన్యానికి సిబ్బందికి విలేఖరులకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు గడ్డం పురుషోత్తంరెడ్డి,, తోపుచర్ల గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ మంగ యాదయ్య,, కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌని నిరంజన్,, ఎరెడ్ల శ్రీనివాస్ రెడ్డి, కట్టా శ్రీనివాస్ రెడ్డి, గున్ రెడ్డి లలిత నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గుర్రంపోడు ఎస్ఎల్బీసీ కాలువలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం..

గుర్రంపోడు(జనంసాక్షి):

మండల పరిధిలోని వద్దిరెడ్డిగూడెం వద్ద అక్కంపల్లి నల్లగొండ ఎస్ఎల్బీసీ కాలువలో శనివారం కుళ్ళిపోయిన స్థితిలో ఉన్న మగ మనిషి శవం గుర్తించినట్లు గుర్రంపోడు ఎస్సై పసుపులేటి మధు తెలిపారు. ఈ మధ్యకాలంలో తెలిసిన వాళ్ళు ఎవరైనా కనపడకుండా పోయినట్లయితే వివరాలను మరియు ఈ ఫోటోలో ఉన్న వ్యక్తిని గుర్తించినట్లయితే ఈ క్రింది ఫోన్ నెంబర్లకు తెలియజేయాలని ఎస్సై మధు తెలిపారు. కొండమల్లేపల్లి సర్కిల్ పోలీస్ 87126670228, ఎస్సై గుర్రంపోడు, సీఐ కొండమల్లేపల్లి 8712679157, 8712670227, ఎస్సై గుడిపల్లి, 8712670207 ఏఎస్పీ దేవరకొండ.



## పేదల కోసం రూ.2 కిలో బియ్యం ప్రవేశపెట్టిన ఘనత రామారావుదే

నల్లగొండ టౌన్,జనవరి18,జనం సాక్షి

తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో పూలమాల అర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల్లో రాజకీయ చైతన్యం తెచ్చి రాజ్యాధికారంలో భాగస్వాములను చేసిన ఘనత,పేదల కోసం రెండు రూపాయల కిలో బియ్యం జనతా వస్త్రాలు ప్రవేశపెట్టిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్ ది అని కొనియాడారు. దేశ రాజకీయాల్లో తనదంటూ ఒక గుర్తింపుగా పొందిన మహనీయుడని, ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాణకార్యదర్శి ఇస్తారి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ని పరామర్శించిన నాగరాజు యాదవ్



నల్లగొండ టౌన్, జనవరి18, జనం సాక్షి ఇటీవల సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం తల్లి గారైన నెల్లికంటి పార్వతమ్మ మరణించడంతో శనివారం వారి స్వగ్రామం మునుగోడు మండలంలోని ఎలగల గూడెం గ్రామంలో యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు బెల్లి నాగరాజు యాదవ్ నెల్లికంటి పార్వతమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి అంతరం నెల్లికంటి సత్యంని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎలగల గూడెం గ్రామ సర్పంచ్ చలపతి,అల్లి సతీష్ యాదవ్, రాజ్యాధికార పోరాట సమితి అధ్యక్షులు చల్లా కోటేష్ యాదవ్,కుంటిగొర్ల లింగయ్య యాదవ్,జానపాటి శంకర్ యాదవ్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో పన్నాల గోపాల్ రెడ్డిని గెలిపిద్దాం

నల్లగొండ టౌన్,జనవరి18,జనం సాక్షి

జీవితమంతా విలువల కోసం నిలబడిన నిజాయితీ కలిగిన ఉద్యమాల ఉపాధ్యాయుడు పన్నాల గోపాల్ రెడ్డిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అధ్యాపక ఉపాధ్యాయులను నల్లగొండ జిల్లా జేఏసీ నాయకులు డాక్టర్ తోట నరసింహాచారి కొరకు. శనివారం అంబేద్కర్ భవన్లో ప్రచార కర పత్రము ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ కాసులకు కాశపడితే గోస పడుతారు తీయటి మాటలు నమ్మకండి పోటీలో ఉన్నవారు గతంలో ఏం వెలగ బెట్టారు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ శాసనమండలిలో ప్రశ్నించే గొంతుక ఉపాధ్యాయ ఉద్యమ నేత గోపాల్ రెడ్డి నీ ఆశీర్వదించి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ఈచ్ వన్ టీచ్ టెన్, మౌత్ టు మౌత్ ప్రచారం చేసి విజేతగా గెలిపించండి అన్నారు. పన్నాల గౌపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగా సమస్యలన్నీటితో పాటు ప్రధానంగా పక్కరాష్ట్రము ఆంధ్రప్రదేశ్లో స్పెషల్ టీచర్లకు నేషనల్ ఇంక్రిమెంట్లు ఇస్తూ పెన్షనర్లకు వర్తింపజేసినది అదేవిధంగా తెలంగాణలోని స్పెషల్ టీచర్లకు వర్తింపజేసి పెన్షన్కు వర్తింపజేయాలని ప్రధాన డిమాండ్ తో ముందుకు వెళుతున్నాం. ప్రజా ప్రతినిధులకు ఎమ్మెల్యే, ఎంపీలకు ఐదు సంవత్సరములు పనిచేస్తే పెన్షన్ ఇస్తున్నారు కానీ పోటీ పరీక్షలో నెగ్గి 30 సంవత్సరములు పైగా ప్రభుత్వములో సేవ చేసిన అధ్యాపక, ఉపాధ్యాయులకు పెన్షన్ ఇవ్వకపోవడం విచారకరం. ఉపాధ్యాయులకు కంట్రి బ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని , ఉద్యోగ విరమణ పొందిన ఒక్కొక్కరికి రావలసిన గ్రాటివిటీ,వేతనం నుంచి నెల నెల దాచుకున్న జిపిఎఫ్ డబ్బులు,జి ఎల్ ఐ,సరెండర్ లీవ్ లకు సంబంధించి రావలసిన మొత్తం డబ్బులను మరియు ఉపాధ్యాయ, ఉద్యోగుల పెండింగ్ లో ఉన్న మెడికల్ బిల్లులను వెంటనే మంజూరు మొదలగు అనేక డిమాండ్లు ప్రభుత్వం దృష్టికి తీసుకు పోవాలని ఉద్దేశం తో పోటీ చేయడం జరుగుతుందని, అధ్యాపక, ఉపాధ్యాయులు ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దూదిపాల భాస్కర్ రెడ్డి,ఎన్ జయ వెంకటనారాయణ, బి గోపాల్ రెడ్డి,కె వెంకట రెడ్డి,నాయుడు,ఎం యాదయ్య ,దాడి భాస్కర్ రెడ్డి,బి పాండరీ, వి వెంకటరెడ్డి,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి

### వీహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త వెంకన్న యాదవ్



తిరుమలగిరి (సాగర్) జనవరి 18, (జనంసాక్షి):

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో దివ్యాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వి హెచ్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త వెంకన్న యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. శనివారం మండల కేంద్రంలో వి హెచ్ పి ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వికలాంగుల పెన్షన్ 6000 ,ఉచిత బస్సు సౌకర్యం , వికలాంగుల హక్కుల చట్టం 2016 అమలు , ప్రతి దివ్యాంగునికి ఇందిరమ్మ ఇల్లు, స్థానిక సంస్థలలో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించి, ప్రతి దివ్యాంగునికి అంత్యోదయ కార్డును మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు .తమ హక్కుల సాధన కోసం వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు చేస్తామని తెలిపారు.

**వి హెచ్ పి ఎస్ మండల కమిటీ నియామకం**

తిరుమలగిరి (సాగర్) మండల వి హెచ్ పి ఎస్ నూతన కమిటీ మండల అధ్యక్షునిగా షేక్ సిద్దావలి , ఉపాధ్యక్షుడిగా సంద్రాల లింగయ్య, ప్రధాన కార్యదర్శి గా మామిడి నాగయ్యలను ఏకగ్రీవంగా నియమించారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ సీనియర్ నాయకుడు జంగాల బ్రహ్మం , ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు ఇరిగి రామయ్య, నాయకులు వెంకటేశ్వర్లు, రాములు, కోమల్ల వెంకటేశ్వర్లు, పసుపులేటి లక్ష్మీనారాయణ ,వెన్నపూసల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలో మొదటి బహుమతి సాధించిన అంగడిపేట మారమ్మ యూత్

పి.ఏ.పల్లి,జనవరి 18(జనంసాక్షి)

పి.ఏ.పల్లి మండలం అంగడిపేట స్టేజీ వద్ద అంగడిపేట యాదవ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఉమ్మడి మండల స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ క్రికెట్ పోటీలలో ఉమ్మడి మండలం నుంచి పలు జట్లు తలపడగా మొదటి బహుమతి అంగడిపేట మారమ్మ యూత్,రెండవ బహుమతి అంగడిపేట యాదవ యూత్ టీం,మూడవ బహుమతి మేడారం జట్లు గెలుపు పొందాయి. గెలుపు పొందిన జట్లకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బొల్లు గోవింద్,వీరమల్ల సతీష్,డీలర్ శ్రీను,వంగాల ప్రతాప్ రెడ్డి,బాబీ రెడ్డి,మధుకర్ రెడ్డి,దామోదర్,గోపి,రాగ్యా నాయక్, బి.సతీష్,బి.నగేష్, బి.కొటేశ్, ఎస్.లోకేష్,క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 21న నిర్వహించే రైతు మహాధర్నాను విజయవంతం చేయాలి

## పార్టీలకు అతీతంగా రైతులు తరలిరావాలి : రవీంద్ర కుమార్



నల్లగొండ బ్యూరో,జనవరి18,జనంసాక్షి
రాష్ట్రంలో రైతులకు చాలా అన్యాయం జరుగుతుందని, రైతు సమస్యలపై ఈ నెల 21న నల్లగొండ పట్టణంలోని పెద్ద గడియారం సెంటర్ లో ఉమ్మడి జిల్లా రైతుల మహా ధర్నా నిర్వహిస్తున్నామని, ఈ మహా ధర్నాకు బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిలు హాజరవుతున్నారని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రామావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. శనివారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుభరోసా ఒక్క ఎకరాకు17.500 రూపాయలు ఎగగొట్టారని,కరెంట్ సమస్య తీవ్రంగా ఉందని,గ్రామాల్లో ను కరెంట్ కోతలు ఉన్నాయని సాయంత్రం 5 గంటల నుంచి మళ్ళీ ఉదయం వరకు త్రీ ఫేజ్ రావడం లేదన్నారు.అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ అన్ని మోసాలే చేస్తుందన్నారు. ప్రశ్నిస్తే దాడులు,కేసులు పెట్టి వేధిస్తున్నారని, ఇటీవల మేము ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే భువనగిరి పార్టీ కార్యాలయంపై దాడి చేశారని తెలిపారు.ఈ ప్రభుత్వం మెడలు వంచడానికే బిఆర్ఎస్ పోరాటం చేస్తుందని,ఇలాంటి రైతు మోసాలపై రైతు మహా ధర్నా నిర్వహిస్తు న్నామని,పెద్ద ఎత్తున పార్టీ నేతలు,శ్రేణులు, పార్టీలకు అతీతంగా రైతులు తరలివచ్చి ఈ మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్,మాజీ శాసన సభ్యులు కంచర్ల రామకృష్ణారెడ్డి,గాదరి కిషోర్ కుమార్, చిరుమర్తి లింగయ్య,కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బొల్లం మల్లయ్య యాదవ్,నోముల భగత్,ఎమ్మెల్సీ కోటిరెడ్డి, జడ్పి మాజీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి,పార్టీ నేతలు కంచర్ల కృష్ణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## అత్యంత శక్తివంతమైన ధ్యానవిధానమే సహజ యోగ ధ్యానం

నల్లగొండ టౌన్,జనవరి18, జనం సాక్షి
సులభమయిన,అత్యంత శక్తివంతమైన ధ్యానవిధానమే సహజ యోగ ధ్యానమని సహజయోగ ట్రస్ట్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ గౌరీ కృష్ణ అన్నారు.సహజయోగ ప్రచార రథం పట్టణంలో ప్రవేశించిన సందర్భంగా ఊరేగింపు నిర్వహించారు.ఈ సందర్భంగా గౌరీ కృష్ణ మాట్లాడుతూ ఈ ధ్యాన విధానాన్ని పరమ పూజ్య శ్రీ మాతాజీ నిర్మలా దేవీ ప్రపంచానికి పరిచయం చేశారని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో ఇలా చైతన్య రథాలతో సహజయోగ ధ్యాన విధానాన్ని ప్రజలకు పరిచయం చేస్తున్నామని అన్నారు.ఇది పూర్తిగా ఉచితమని అందరూ అనుసరించ వచ్చు అని అన్నారు.నల్లగొండ పట్టణం పరిసర గ్రామాల్లో 15 రోజులు ఈ చైతన్య రథంతో పర్యటించి సహజయోగ ప్రచారం నిర్వహిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు రామోహన్ రావు, శ్రీనివాస రెడ్డి,వినయ్ కుమార్,మంగా రెడ్డి, జిల్లా కో ఆర్డినేటర్ కృష్ణ సుధాకరరెడ్డి,సూర్యనారాయణ,ఇందిర,హైమావతి తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి..

### మల్లెపాక సాయి బాబా... బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి..

తుంగతుర్తి జనవరి 18 (జనం సాక్షి)
అర్హులైన లబ్ధిదారులందరికీ పార్టీల ప్రమేయం లేకుండా రేషన్ కార్డులు అందజేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. శనివారం స్థానిక తాసిల్దార్ కు పలు వినోతులతో కూడిన వినతి పత్రం అందజేసి మాట్లాడారు . అధికారులు లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరగకుండా దరఖాస్తు చేసిన అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలతో సంబంధం లేకుండా రేషన్ కార్డు అందేలా చర్య తీసుకోవాలని కోరారు. రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డు అందేలా చర్య తీసుకోవాలని కొన్ని గ్రామాలలో కొన్ని ఇళ్లను వదిలేసి కొద్దిమందిని మాత్రమే పరిశీలించడం జరుగుతుందని పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు చర్య తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నారాయణదాసు నాగరాజు జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్ పూసపల్లి శ్రీనివాస్ ఎస్కే రఫీక్ భాష బొంకురి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి నివాళులు

దేవరకొండ, జనవరి 18(జనం సాక్షి)
విశ్వవిఖ్యాత,నటసార్వ భౌముడు, తెలుగు జాతి ముద్దుబిడ్డ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని తెలుగుదేశం పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జ్ వస్కుల కృష్ణయ్య ఆధ్వర్యంలో దేవరకొండ లో ఘనంగా నిర్వహించారు.ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు జాతి వైభవాన్ని దేశం నలుమూలల చాటి చెప్పిన ఘనత నందమూరి తారక రామారావుదని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మండల అధ్యక్షుడు గార్లపాటి శ్రీనివాస్,చందంపేట మండల అధ్యక్షుడు చిలుకూరి బ్రహ్మచారి, పీ. ఏ.పల్లి మండల అధ్యక్షుడు సీత సీతారాములు, టీఎన్ఎస్ఎఫ్ నల్గొండ పార్లమెంట్ అధ్యక్షుడు వస్కుల రాజేష్,దొడ్డి శ్రీను, కందె సత్యం,టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు జర్పుల జగన్, నీల సుమన్, బొడ దనయ్య, రాజశేఖర్,లాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి కంటి ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### ఆసుపత్రిని ప్రారంభించిన ఏఎస్పీ నాగేశ్వరరావు, సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): జిల్లా కేంద్రంలో అపారమైన అనుభవం కలిగిన డాక్టర్ సల్వాది రమేష్ కుమార్ సారధ్యంలో నూతనంగా హైటెక్ బస్టాండ్ సమీపంలో శ్రీ సాయి సేవా సమితి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి కంటి ఆసుపత్రి సేవలను సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఏఎస్పీ నాగేశ్వరరావు, సూర్యాపేట ఆర్డీఓ వేణు మాధవ్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని హైటెక్ బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన శ్రీ సాయి కంటి ఆసుపత్రిని వారు ప్రారంభించి మాట్లాడారు.నిర్వాహకులు డాక్టర్ రమేష్ కుమార్ మాట్లాడుతూ వైద్య రంగంలో తన అనుభవంలో 18 వేల ఆపరేషన్లు చేసి ఎన్నో అవార్డులు అందుకున్నట్లు చెప్పారు.పేద ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో ఈ ఆసుపత్రిని ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతి రోజు పేదలకు ఉచితంగా కంటి, రెటినా పరీక్షలు చేస్తామని తెలిపారు. అనంతరం నిరుపేదలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, కంటి అద్దాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సల్వాది భావన విక్రమాదిత్య, డాక్టర్ ఎస్వీవీ సాయిరాం, చీదెటి వెంకట్ రెడ్డి, ప్రణయ,బొమ్మ రమా, సుజిత్, బొమ్మ శ్రీను, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## సమాజ సేవలో పద్మ సేవలు అభినందనీయం



సూర్యాపేట ప్రతినిధి .(జనంసాక్షి): సమాజ సేవలో లకుమారపు పద్మ సేవలు అభినందనీయమని వాసవి క్లబ్ ఐఈసి ఆఫీసర్లు శింగిరికొండ రవీందర్, తోట శ్యాం ప్రసాద్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలో వాసవి వనిత క్లబ్ ట్రెజరర్, ఆర్యవైశ్య సంఘం జిల్లా మహిళా నాయకురాలు పద్మ పుట్టినరోజు సందర్భంగా పేద ప్రజలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లకుమారపు పద్మ సీతారామచంద్రస్వామి దేవాలయం ధర్మకర్తగా, సమాజసేవకురాలుగా సేవలందించారని కొనియాడారు.గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు వరద బాధితులకు లక్ష రూపాయలు విలువ గల నిత్యవసర సరుకులు సేకరించి పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ఆమె కుమారులు విదేశాల్లో స్థిరపడ్డ కూడా వారి ద్వారా ఎంతో మందికి ఆర్థికంగా సహకరించారని తెలిపారు.ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు లకుమారపు రాములు, వాసవి క్లబ్ అడిషనల్ సెక్రటరీ తల్లాడ సోమయ్య, గో సేవ డిస్టిక్ ఇంచార్జ్ మిట్టపల్లి రమేష్, గుండా సుధామాదురి,వనమా అనురాధ,వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి, కార్యదర్శి పాలవరపు భవాని, ఫాస్ట్ ప్రెసిడెంట్ పసుపర్తి జ్యోతి, వైస్ ప్రెసిడెంట్ ఊటూకూరి కవిత, గుడుగుంట్ల లక్ష్మి, మిర్యాల అరుణ, బెలిదే లక్ష్మి, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీలను పట్టుకున్న చింతలపాలెం పోలీసులు



చింతలపాలెం (జనంసాక్షి) 18/01/2025 రోజు తెల్లవారుజామున జగ్గయ్యపేట వైపు నుండి చింతలపాలెం వైపు అక్రమంగా ఇసుకను లారీల ద్వారా తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు చింతలపాలెం పోలీస్ వారు,దొండపాడు గ్రామ శివారు వద్ద దొంగతనంగా ఇసుకను రవాణా చేస్తున్న లారీలను (TG 30T3366, TG29T 0257 ) పట్టుబడి చేసి పోలీసుస్టేషన్ కు తీసుకొచ్చి చింతలపాలెం ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది.ఇసుక లారీలలో ఒక లారీ హైదరాబాద్ కు ఇసుకను తీసుకొని వెళుతున్నది. రెండవ లారీ మేళ్లచెరువు ఇసుకను అక్రమంగా తీసుకొని వెళుతున్నది.మొదటి లారీ డ్రైవర్ పేరు జడ సురేష్ రెండవ లారీ డ్రైవర్ పేరు ఎస్.కె నాగ సైదాఅని సబ్ ఇన్స్పెక్టర్ అంతిరెడ్డి తెలిపారు.

# అడ్రస్ లేని రేషన్ కార్డులు..

- అధికారులకు కూడా తెలువదు..
- మర్రిగూడ మండలంలో కొత్తగా వచ్చిన 581 రేషన్ కార్డులు ఎక్కడివి...
- ప్రజా పాలన దరఖాస్తుల.... లేక సమగ్ర కుటుంబ సర్వే దరఖాస్తులా..
- రేషన్ కార్డుల గురించి అడిగితే... తలలు పట్టుకుంటున్న అధికారులు..
- పదేళ్ల నుంచి రేషన్ కార్డు కోసం ఎదురుచూసిన వారికి నిరాశనేనా...
- ఇదేనా ప్రజా ప్రభుత్వం..



మర్రిగూడ, జనవరి 18,( జనంసాక్షి)

మర్రిగూడ మండలంలో కొత్తగా వచ్చిన 581 రేషన్ కార్డుల ఎంపిక ఏ విధంగా జరిగిందో దరఖాస్తులు ఎప్పుడు ఎప్పుడు చేసుకున్నారు, ప్రజా పాలనవ లేక సమగ్ర కుటుంబ సర్వే దరఖాస్తుల తెలువక తలలు పట్టుకుంటున్న అధికారులు అడిగిన సమాధానం లేదు, 581 దరఖాస్తులు దాదాపు 60 నుండి 80 ఏళ్ల వయసు గల వారు ఎక్కువగా ఉన్నారు,గత 10 ఏళ్ల నుంచి రేషన్ కార్డు కోసం ఎదురు చూస్తున్న ఎందరో పేద మధ్యతరగతి కుటుంబాలు ఆశలపై ప్రజా ప్రభుత్వం నీరు చల్లిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ప్రజా పాలనలో దరఖాస్తుల ఆధారంగా రేషన్ కార్డుల కోసం సర్వే నిర్వహించాలని వారు కోరుతున్నారు, వెంటనే అధికారులు ఈ 581 దరఖాస్తులు ఎక్కడ నుండి వచ్చాయో వెంటనే ప్రజలకు తెలియజేయవలసింది.

# సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



రామన్నపేట, జనవరి 18 (జనంసాక్షి):

సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా నాయకులు మేక అశోక్ రెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో రాష్ట్ర మహాసభల గోడపత్రికను మండల నాయకత్వంతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ సిపిఎం పార్టీ రాష్ట్ర 4 వ మహాసభలు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈనెల 25 నుండి 28వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమాలకు పోరాట కార్యాచరణ చేయడం జరుగుతుందని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం అనునిత్యం పోరాటాలు చేస్తుందని అన్నారు.భూమి, కూలీ, కార్మిక,మహిళా పోరాటాల్లో అగ్ర భాగానా నిలుస్తుందని ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా బలమైన పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. మహాసభల ప్రారంభ సూచికగా 25న జరిగే బహిరంగ సభకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం జిల్లా కమిటీ సభ్యులు బల్గూరి అంజయ్య మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, కల్లూరి నాగేష్ మండల కమిటీ సభ్యులు గొరిగె సోములు,పట్టణ శాఖ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్ నాయకులు నీల అయిలయ్య, నాగటి లక్ష్మణ్, పల్లె సత్యనారాయణ, మేడి ముకుంద, బీంపాక ప్రశాంత్,గంజి అశోక్,కుందూరి వెంకటేశం, తరిగొప్పుల వెంకట్ రెడ్డి,గుంజ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ప్రజలకు ఎంతో ఉపయోగకరం

## - మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి



హుజూర్ నగర్, జనవరి 18 (జనంసాక్షి):

ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుందని హుజూర్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి అన్నారు. శనివారం హుజూర్ నగర్ టౌన్ హాల్ లో జరిగిన ఉచిత మెగా హెల్త్ క్యాంపులో మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ బిగ్ టీవీ యాజమాన్యం, సింధు హాస్పిటల్ వారు సంయుక్తంగా నిర్వహించిన ఉచిత మెగా క్యాంప్ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని, సమాజం లో జరుగుతున్న అవినీతిని, అక్రమాలను వెలికే తీయడంతో పాటు, పేద ప్రజలకు తమ వంతు సాయం చేయాలని సదుద్దేశంతో బిగ్ టివి వారు ఇటువంటి మహత్తర కార్యక్రమాన్ని నిర్వహించడం హర్షించదగ్గ విషయమని, రాష్ట్రంలో 160కు పైగా ఇటువంటి క్యాంపులు ఏర్పాటు చేసిన బిగ్ టీవీ యాజమాన్యానికి, వారికి సహకారం అందించిన హుజూర్ నగర్ సింధు హాస్పిటల్ యాజమాన్యం, స్టాఫ్ మెంబర్స్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో అత్యంత వైభవంగా జరగనున్న మేళ్లచెరువు జాతరలో కూడా ప్రజలకు అందుబాటులో మెగా హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సింధు హాస్పిటల్ యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బిగ్ టివి జిల్లా స్టాపర్ పుల్లారావు, హుజూర్ నగర్ నియోజకవర్గ బిగ్ టివి రిపోర్టర్ వెంకటరెడ్డి, సింధు హాస్పిటల్ డాక్టర్స్ కార్తీక్ గోపతి, సింధు మన్నే, రెడ్డి వినయ్ కుమార్, నరసింహారెడ్డి వెన్నెపూస, కౌన్సిలర్లు గాయత్రి భాస్కర్, వెల్దండ సరిత వీరారెడ్డి , 24వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎడ్ల విజయ్, 25వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సులువ చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గుపాటి బాబురావు, రెడపంగు రాము, కస్తాల సైదులు, గోట్టెముక్కుల రాములు, పిల్లి శివశంకర్, పార.సాయి నాయుడు, పగిడి నాగేంద్రబాబు , పట్టేటి శ్రీకాంత్ , ఉండేటి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# కట్ల కొండయ్య మృతి పట్ల సంకినేని సంతాపం



పెన్ పహాడ్ జనవరి 18 (జనం సాక్షి) :

మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు కట్ల వెంకన్న తండ్రి కట్ల కొండయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శనివారం ఆయన దశదిన కర్మ సందర్భంగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర రావు హాజరై కొండయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండయ్య లేని లోటు కుటుంబానికి తీరని లోటని అన్నారు. సంతాపం తెలిపిన వారిలో బిజెపి మండల అధ్యక్షులు తాళ్లపల్లి మధు,రాష్ట్ర మైనారిటీ మోర్చా కార్యదర్శి అభిద్,మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శోభ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు చల్లమళ్ళ నరసింహ,జిల్లా అధికార ప్రతినిధి పల్స మాల్సూర్ గౌడ్, ఆత్మకూరు మండల అధ్యక్షులు సంధ్యాల సైదులు, పట్టణ మైనారిటీ మోర్చా అధ్యక్షులు సలీమ్ పాషా, జిల్లా కౌన్సిల్ సభ్యులు రాపర్తి వెంకన్న, జిల్లా నాయకులు తూముల సాయి,చెన్ను రమణారెడ్డి,కమ్మంపాటి సైదులు, మండల మహిళా అధ్యక్షురాలు మామిడి సంధ్య ,నాయకులు ఏరెడ్ల శ్రీనివాస్ రెడ్డి, షేక్ లతీఫ్, శ్రీనివాస్ రెడ్డి, పిచ్చయ్య, బొల్లం లింగయ్య, రామారావు, అప్పయ్య, రవి రామలింగయ్య, కనకయ్య ,తదితరులు ఉన్నారు.




# జయ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):

ఐఐటి ఫౌండేషన్ కు కొలమానంగా పరిగణించబడుతున్న డాక్టర్ ఏఎస్ రావు అవార్డు కౌన్సిల్ వారు నిర్వహించిన 34వ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ ఫైనల్ లెవెల్ లో తమ పాఠశాలకు చెందిన తొమ్మిది మంది విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ర్యాంకులు సాధించినట్లు జిల్లా కేంద్రంలోని జయ ఒలంపియాడ్ స్కూల్ కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 9వ తరగతి నుండి రాష్ట్రస్థాయిలో 1వ ర్యాంక్ కె.కార్తికేయ, 2వ ర్యాంక్ బి.వైష్ణవి, 9వ ర్యాంక్ పి.శివ వంశీ, 13వ ర్యాంక్ షణ్ముఖ ప్రత్యయ్, 15వ ర్యాంక్ నంద వర్ధన్ రెడ్డి, 16వ ర్యాంక్ దేవిప్రియ, 20వ ర్యాంక్ విష్ణువర్ధన్, 22వ ర్యాంక్ శ్రీశ్వాస సాధించినట్లు తెలిపారు.అదేవిధంగా 10వ తరగతి నుండి రాష్ట్రస్థాయి 9వ ర్యాంక్ సిహెచ్.అక్షయ్ సాధించినట్లు తెలిపారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఈ ఫలితాల సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు.తమ యొక్క అత్యుత్తమ ప్రోగ్రాం ద్వారా తమ పాఠశాల విద్యార్థులు ఉన్నత విద్యా సంస్థలలో ప్రవేశాలు పొందుతున్నట్లు తెలిపారు.విద్యార్థులను అభినందించిన వారిలో పాఠశాల డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, ఉపాధ్యాయులు ఉన్నారు.





# జిల్లా న్యాయ సేవా యూనిట్ సభ్యుల నియామకం

హుజూర్ నగర్, జనవరి 18 (జనంసాక్షి):

సూర్యాపేట జిల్లా స్థాయిలో మైనర్ బాల బాలికల హక్కుల పరిరక్షణ కొరకు, మానసిక వికలాంగుల మైనర్ బాల బాలికల హక్కుల పరిరక్షణ కొరకు జిల్లాస్థాయి న్యాయ సేవ యూనిట్ లను నియమిస్తూ సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి సింగిరెడ్డి గోవర్ధన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్య దర్శి శ్రీవాణి అధ్యక్షతన పనిచేయనున్న ఈ రెండు యూనిట్లలో హుజూర్ నగర్ న్యాయస్థానాల నుండి స్థానిక న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, ఎంఎస్ రాఘవ రావు లను, పారా లీగల్ వాలంటీర్లు ఖాసీం, అమల, లక్ష్మయ్య, సాయమ్మ లను నియమిస్తూ ప్రధాన న్యాయ మూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. మైనర్ బాల బాలికల, మానసిక వికలాంగుల బాల బాలికల హక్కుల పరిరక్షణ కొరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు పనిచేయవలసి ఉంటుంది. నియామకం పట్ల పలువురు న్యాయవాదులు హర్ష వ్యక్తం చేశారు.